క. కుందనమువంటి నెమ్మెయి
కిం దగునే తపముఁ జేసి • క్లేశము వడయన్
సుందరి! దుర్ఘటమిది మఱి
గుందక డెందము నమంద•కుతుకంబు దగన్.

లావ:—ఆర్యా! క్లేశములకు జంకక తపమాచరించువారల కిష్టఫలసిద్ధి యున్నదియే కాదా!

త్రిశం:—(సవితర్కముగా) ఆ! ఆవిషయమున సందియమే లేదు.

చ. దురధిగమంబు నెద్దియగు•దుస్తరమెద్దియొ దూరమెద్దియో
నరులకు దానినంతయును•నస్మికఁ జేయఁ దపంబు గార్చు దా
నరసి గృహంబు బాసి మును•లైరి తపంబొనరించి యైన సుం
దరి! తపమే యసాధ్యమగు•దార్ఢ్యము చిత్తమునందు
లేని చోన్.

లావ:—కావున నాతిదూరముగఁ గనఁబడు ఋష్యాశ్రమమున కేగి తపంబొనరించెద. కొన్ని యడుగుల శ్రమకు మన్నించి మార్గముఁ జూప వేఁడెద.

త్రిశం:—(స్వగ) ఆఁకటిచేఁ దూలియుంటి, నైనను పరోపకారార్థమే కదా ఈశరీరము. అందును ననుఁబోటి సుక్షత్రియున కిది అవశ్యకర్తవ్యము. నా మిత్రుఁడు వచ్చునంతకు దారిజూపి వచ్చెదను. (ప్రకాశముగా) సుందరీ! ఇటురమ్ము. ఇటురమ్ము (అనుచు నామెను తోడ్కొని పోవుచున్నాఁడు.)

విశ్వా:—(ప్రవేశించుచు) అక్కటా! వన్యాహారమేనియు లభింపకున్నది. నామిత్రుఁడు క్షుధార్తుఁడై మృతిసెందునేమొ కదా! [దిక్కులఁ గలయం జూచి సంభ్రమోద్వేగములతో] ఆహా! ఎంతఘోరకృత్యము జరుగుచున్నది?

త్రిశం:—(కంపముతో) మిత్రవర్యా! చూడుమటు:--

చ. జటలు తటిద్రుచు ల్వెలుగ ♦ జానువిలంబితబాహుదండసం
ఘటిత కమండలుండు నతి♦కర్కశభీషణభాషణుండు ను
త్కటజపమాల హస్తమునఁ ♦ దాల్చుచుఁ గోపకషాయితా
క్షుఁడై, చటులగతి న్వసిష్ఠుఁ డిట ♦ సత్వరతన్ జనుదెంచె
నక్కటా!

వసి:—(శిష్యపరివృతుఁడై ససంభ్రమముగఁ బ్రవేశించి.)

ఉ. ఓరి దురాత్మ! నావనము ♦ నుండిన గోవు వధించితిట్లు ని
ష్కారణముగ్ లభించెఁగద ♦ కల్మష మెట్లును బోదు,మూ
ర్ఖ! యీ, ఘోరపు కృత్యముగ్ సలిపి ♦ గొప్పఁ దలంచెద,
వోర నా తపో, ధారల నీదు కల్మి నిఁక ♦ దగ్ధముఁ జేసెదఁ
జూడు మిత్రరిన్.

త్రిశం:—(భయమున వడఁకుచుఁ దనలో)

చ. గురువిటు వచ్చి నన్నుగనెఁ ♦ గోపముచేత శపించునో క్రా!
యీ, దురితముఁ బాపుకోఁ దెపుడుఁ ♦ దోఁచదు, మిత్రుని
తోడ నీ దురా, చరణముఁ జేసితిగ్ మునికి ♦ సంతసమెట్లిఁ
క నేను జేయుదుగ్?, త్వరితముగాఁ బురంబునకుఁ ♦ దా
రొక్కనకిచ్చట డాఁగియుండెదన్.

(అని లతాగహన తరుజాలాంతరితుఁ డగుచున్నాఁడు.)

విశ్వా:—త్రిశంకువు వీడి పోయినాఁడు. కానిమ్ము. నేను క్షత్రియుండ
నయ్యు నీ బాపనికి వెఱవనేల?

వసి:—ఓరీ! క్షత్రియాధమా! నాతపోవనమునందున్న గోరత్నమును నిష్క

దాను నిశ్చితుండై కనిసి, యుత్తమబ్రాహ్మణ్యంబు సంపాదించెదనని ప్రాగ్దిగ్భాగమునఁ గొన్నాళ్లు తపము నాచరించినాఁడు.

లావ:— } (ఆశ్రముతో) పిమ్మట నేమి జరిగినది ?
కన:—

సిద్ధ:—ఇట్లుకొన్నాళ్లైన పిమ్మట తనకు తపస్సిద్ధియైనదని తలంచి వసిష్ఠమహర్షి సమీపమునకేగి - "నేను తపంబొనరించి బ్రహ్మత్వమార్జించితిని. నన్నికపైని బ్రహ్మర్షి యని మీరు పిలువవలయును." అని ప్రార్థించెను.

లావ:— } తరువాత ?
కన:—

సిద్ధ:—తరువాత నతనిమాటలకు నవ్వుచు వసిష్ఠమహర్షి "అయ్యా! మీరు చెప్పినదంతయుం నిక్కమే. కాని నేను మిమ్ములను రాజర్షీ! యని మాత్రము పిలచెదను" అని బదులు పల్కెను.

లావ:— } అందులకు విశ్వామిత్రుఁ డేమని పల్కెను ?
కన:—

సిద్ధ:—పల్కుటకేమున్నది? వసిష్ఠుని మాటలను వినఁగానే విశ్వామిత్రుని పని ప్రజ్వలద్వహ్నిలో నాజ్యాహుతి వైచినట్లయినది. అంతట విశ్వామిత్రుఁడు వసిష్ఠునివంకకు తిరిగి దురాగ్రహ గ్రస్తత సూచించుచు - "ఓయీ బ్రాహ్మణాభిమానీ! నన్ను బ్రహ్మర్షి యనఁజాలవుకా! కానిమ్ము. నాతపోబలమున నిదిగో నిన్నిప్పుడే కనులతెఱిపించెద. కాచుకొనుము. నీ నూర్వురుపుత్రులును తత్క్షణమే మృతినొందఁగలరు"— అని దీర్ఘక్రోధియై శపించెను.

లావ:— } (సదయముగా) ఓస్! పిమ్మట నేమైనది ?
కన:—

సిద్ధ:—విశ్వామిత్రుని శాపమున నతని నూర్వురుపుత్రులు నిహతులైనారు.

లావ:— } అయ్యో! పాపము. వసిష్ఠుఁ డంతటవాఁడైన నతనిని బ్రహ్మర్షి యని
కన:— } పిలచి తనయాపదను పాపుకొనక పోయెనా ?

